విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 07 మే 2025   8 పేజీలు

మొక్కుబడిగా కిశోర వికాసం -2

- కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అధికారులు
- తూ..తూ..మంత్రంగా కార్యక్రమం

> బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తూ.. సాధికారిత దిశగా సమిష్టి కృషితో అడుగులు వేయాల్సిన కిశోర వికాసం-2 కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది.పిల్లల్లో మంచి నడత, సామాజిక స్పృహ కలిగించడమే లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్తంగా చేపట్టాల్సిన ఈ కార్యక్రమం జిల్లాలో మొక్కుబడి తంతుగా జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: కిశోర బాల వికాసం పేరుతో అమలు జరగుతున్న కార్యక్రమం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో మొక్కుబడి తంతుగా మారింది. బాలికా విద్యను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కానీ జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ దిశగా అడుగులు వేయడం లేదు.

అవగాహన ముఖ్యం...

11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత,ఆర్థిక స్వావలంబన, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్య వివాహాల నిరోధం వంటి 11 అంశాల పై అవగాహన కల్పించాలి. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించు కొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం,డిజిటల్ భద్రత,సైబర్ క్రైమ్,ఆన్ లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్న దాఖలాలు లేవు. మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు ప్రపంచానికి సవాళ్లుగా మారిన నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు బాలికలకు సరైన అవగాహనతోనే సాధ్యపడుతోంది. బాలికలు అన్ని విధాల ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగ స్వామ్యంగా ఉండడంతో పాటు, డ్రాప్స్ తిరిగి చదువు కునేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి,వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం,రక్తహీనత నివారించ డం, బాల్య వివాహాలు అడ్డుకోవడం, యోగా,శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధంగా అధికారులు అవగాహన కల్పించాలి.

మహిళా, శిశు సంక్షేమ శాఖ చొరవ తీసుకోవాలి

కిశోర వికాసం కార్యక్రమాన్ని ▶మిగతా 2లో..

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర -భీమవరం: రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని ధాన్యం సేకరణ లక్ష్యానికి మించి కొనుగోలుకు చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టర్ కార్యాలయంలోని వశిష్ట సమావేశం మందిరంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదు రవుతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. సమావేశాన్ని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించి ఆదివారం కురిసిన వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్న అంశాలను మంత్రికి ▶మిగతా 2లో..

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. మంగళవారం దెందులూరు నియోజక వర్గం పరిధిలో కలకత్తా-చెన్నై జాతీయ రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రాంతాలను ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి మంత్రి పార్థసారధి పరిశీలిం చారు. జాతీయ రహదారిపై రోడ్డు ▶మిగతా 4లో..

లేబర్ కోడ్లతో కార్మికుల భద్రతకు ముప్పు

- 20న జాతీయ సమ్మెను జయప్రదం చెయ్యాలి
- కార్మిక, ఉద్యోగ సదస్సులో వక్తల పిలుపు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు అమలైతే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని పలువురు వక్తలు అన్నారు. దేశవ్యాప్తంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోరుతూ మే 20న అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో దాని జయప్రదం కోసం తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలో ఆనం రోటరీ హాలులో మంగళవారం సదస్సు జరిగింది. అఖిలపక్ష కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి. మధు, ఐఎఫ్‌టియూ జిల్లా కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు, ఏఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు జోజి, ఐఎఫ్‌టి యూ నాయకులు ఎస్. కిరణ్ మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేం దుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలోనే 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చివేసిందని తెలిపారు. లేబర్ కోడ్లు అమలైతే కార్మికులు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును, యాజమాన్యంతో జీతభత్యాలు బేరం ఆడుకునే హక్కును కోల్పోతారన్నారు. యజమానికి నచ్చితే ఉద్యోగం, నచ్చకపోతే తొలగించే విధంగా చట్టాల్లో మార్పు తీసుకొచ్చారని తెలిపారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, సామాజిక భద్రత, పెన్షన్ సౌకర్యం వంటివన్నీ కోల్పోతారన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని తెలిపారు. మే 20న జరిగే సమ్మెను బలపరుస్తూ గ్రామీణ ప్రాంతంలో ▶మిగతా 4లో..

ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు సహకరించాలి

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : రైతు పండించిన ధాన్యం ఆఖరిగింజ వరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్ అన్నారు.మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అంశాలపై మంత్రి కందుల దుర్గేష్ స్పష్టతనిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా మొత్తంగా పరిశీలిస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా నిడదవోలు మండలంలో 43,229 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. ఉండ్రాజవరం మండలంలో

23,223 మెట్రిక్ టన్నులు, పెరవలి 21,234 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. పండించిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతులందరూ ▶మిగతా 2లో..

20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు

విశాలాంధ్ర - కాకినాడ : దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందించినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కాకినాడ రూరల్ కార్యదర్శి టి. అన్నవరం తెలిపారు. తోకలప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మే 20వ తేదీన కార్మిక సంఘాల పిలుపు మేరకు సార్వత్రిక సమ్మె జరగనున్నదని, ఈ సమ్మెలో ప్రధాన డిమాండ్స్‌గా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పొందేందుకు కార్మిక చట్టాలు అమలు చేయాలని, కార్మిక సంఘాలు లేవనెత్తుతున్న సమస్యలు

తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు కాకినాడ జిల్లాలో ఉన్న పరిశ్రమ, పారిశ్రామిక సంస్థ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులు శ్రేయస్సు కొరకే మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలని, ఆరోజు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కనీస ▶మిగతా 2లో..

ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: ఆదాయపు పన్ను పరిధిలోకి రాని, ఇఎస్ఐ, ఇపిఎఫ్ సభ్యత్వం లేని అసంఘటిత రంగ కార్మికులందరూ ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలని సివిల్ జడ్జి ఎం.సుధారాణి అన్నారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో

అసంఘటిత రంగ కార్మికులకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా మంగళవారం భీమవరం మండలం కొవ్వాడ-అన్నవరం గ్రామ సచివాలయంలో ఉపాధి హామీ కూలీలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే భీమా వర్తిస్తుందని, ఇతర సదుపాయాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు ఎన్.సుధీర్, పి.అంబేద్కర్, ఇంఛార్జ్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె.బి.ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఈ సెట్ పరీక్ష

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సులో రెండవ సంవత్సరంలోకి నేరుగా ప్రవేశించుటకు నిర్వహించే ఏపీ ఈ సెట్ పరీక్ష ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా నాలుగు పరీక్షా కేంద్రాలలో జరిగింది.తాడేపల్లిగూడెంలో శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం సాయంత్రం రెండు పూటల పరీక్ష నిర్వహించగా ఉదయం జరిగిన పరీక్షకు 230 మందికి 225 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 150 మందికి 150 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు. పరీక్ష కేంద్రం చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ నరేష్,కో ఆర్డినేటర్ నటరాజ్,సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్,టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు.

చింతలపూడి ఐటిఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడిలో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐలో ఈ విద్యాసంవత్సరం చదవాలనుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ వారు అందరికీ సదవకాశం కల్పిస్తున్నారని చింతలపూడి ప్రభుత్వ ఐటిఐ పిన్సిపాల్ ఎ.యస్.వి. కృష్ణ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్ లేక ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు, వయస్సు 40సం. లోపు గల విద్యార్థులందరూ ఈ ఐ.టి.ఐ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే ఫోన్ నెం:9440849599- 8252824198 కాల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

విశాలాంధ్ర-టి నరసాపురం: పోలవరం నియోజకవర్గంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ తెలిపారు. మండలంలోని మల్లుకుంట గ్రామంలో నిర్వహించే గంగానమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, మొక్క జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. జంగారెడ్డిగూడెం, ఏలూరు రహదారి నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, పేరుబోయిన శ్రీనివాస రావు, పరసా శ్రీనివాసరావు, చలవల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

సహకరించాలి

(1వ పేజీ తరువాయి)

సంతృప్తి చెందేలా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు.వ్యవసాయ, పౌర సరఫరాలు, రెవెన్యూ తదితర శాఖలతో ఎప్పటికప్పుడు ఈ అంశాలపై క్షేత్రస్థాయి నుండి వివరాలు సేకరిస్తున్నామన్నారు. తాను వియత్నాం పర్యటనలో ఉన్నప్పటికీ సబ్ కలెక్టర్, జేసీ, ఏడీ, ఎమ్మార్వోలతో ఎప్పటికప్పుడు మాట్లాడి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

పలుచోట్ల ధాన్యం సేకరణ టార్గెట్ లు పెంచి మరీ సేకరించామని గుర్తుచేశారు. అకాలవర్షం వచ్చి ధాన్యంలో తేమ శాతం పెరిగిందని,సాధారణంగా తేమ శాతం 17కు మించితే ధాన్యం కొనుగోలు చేయరు కానీ కూటమి ప్రభుత్వం తేమ శాతాన్ని పట్టించు కోకుండా ఆరుగాలం శ్రమించిన రైతన్న నుండి ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాలో నిర్దేశిత సమయంలో నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంతో తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వమని త్వరలోనే రైతుల ఖాతాల్లో రూ. 20,000లు నగదు జమ చేసే పథకాన్ని ప్రారంభించబోతున్నామని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ విషయంలో నిడదవోలు నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. రైతుకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత తనదని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎ.ఎస్.ఓ యం. నాగాంజనేయులు, వ్యవసాయ శాఖ ఏడి పి.చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవో గుత్తుల సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

(1వ పేజీ తరువాయి)

వేతనాలు రూ.35వేలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి బోనస్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని గంటల్లో మార్పు లేకుండా ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని ప్రసాద్ అన్నారు. రూరల్ కార్యదర్శి అన్నవరం మాట్లాడుతూ కాకినాడ రూరల్‌లో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మే 20వ తేదీన ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళుతున్నారని అన్నారు.

న్యాయం చేస్తాం

(1వ పేజీ తరువాయి)

వివరించారు. అనంతరం ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు ఇప్పటి వరకూ తమతమ జిల్లాల్లో రబీ ధాన్యం సేకరణ ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు, మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని రీతిలో రబీ, ఖరీఫ్ పంటల్లో రాష్ట్రంలో 48.90 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేసిందన్నారు. గత ప్రభుత్వం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వర్షాల వల్ల ప్రభావితమైన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్లను అదేశించామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేల సూచన, మిల్లర్ల కోరిక మేరకు అన్ని జిల్లాల్లో ఇకపై బ్యాంకు గ్యారంటీని ప్రమాణికంగా 1:2 గా అమలు చేస్తామని తెలియజేశారు. రెండు జిల్లాల్లో సియంఆర్ టార్గెట్ ను అదనంగా పెంచామని, పశ్చిమగోదావరి జిల్లాకు ఒక లక్ష టన్నులు, ఏలూరు జిల్లాకు 50 వేలు టార్గెట్ లను పెంచుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో చర్చించిన అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఎండి డా.మనజీర్ జిలాని సామూల్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల్లోనే గన్ని బ్యాగులను ఉంచాలని, ధాన్యం సేకరణకు వినియోగిస్తున్న వాహనాల అనుమతులను వెంటనే మంజూరు చేయాలని, రైస్ మిల్లర్స్ కూడా జాప్యం లేకుండా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని సూచించారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు మాట్లా డారు. సమావేశంలో నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, జిల్లాల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు సామంత పూడి శ్రీరామరాజు, పౌరసరఫరాల సంస్థల జిల్లా మేనేజర్లు, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

వికాసం-2

(1వ పేజీ తరువాయి)

2017లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా కౌమార దశలో ఉన్న బాలికలను సున్నితం చేయడానికి, వారిలో అవగాహన కల్పించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ నివారణ చర్యలు చేపట్టాలి.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో శాఖ అధికారులు ఎంతమందికి అవగాహన కల్పించారు..? అనే అంశాలపై దృష్టి సారించాలి. ఆర్థిక స్తోమత లేక మధ్యలోని విద్యకు దూరమైన అనేకమంది కిశోర బాలికలు బాల్యవివాహాలు చేస్తున్న విషయం తెలిసిందే.ఇలా జిల్లాలో ఎందరో కిశోర బాలికలు వివిధ కారణాలతో అర్ధాంతరంగా చదువు ఆపేస్తున్నారు. ఇలాంటి వారి అభ్యున్నతికి కిశోర వికాసం పథకం వరంగా మారనుంది. కానీ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.జిల్లా యంత్రాంగం ఇకనైనా తక్షణం స్పందించి కిశోర వికాసంపై ప్రత్యేక దృష్టి సారించి బాలికల అభ్యున్నతికి దోహదపడే విధంగా చర్యలు చేపడితే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది.

బాలికల సంరక్షణపై శ్రద్ధ

విశాలాంధ్ర-లింగపాలెం: బాలికల ఆరోగ్యంపై తల్లులు అత్యంత శ్రద్ధ చూపాలని ఐ.సి.డి.ఎస్ సిడీపీఓ మాధవి తెలిపారు. కిషోర్ బాలికల వికాస కార్యక్రమంలో భాగంగా వేములపల్లిలో జరిగిన సమావేశంలో పలువురు మహిళా అధికారులు పాల్గొన్నారు. బాలికల సంరక్షణపై తల్లులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రుతుస్రావం సమ

యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ సమావేశంలో ప్రత్యేకంగా వివరించారు. బాలికలను చదివించాలని,వీరి పట్ల వివక్షత చూపకూడదని తెలిపారు.బాలికల సంరక్షణకు చట్టాలు ఉన్నాయని అన్నారు. బాలికల పట్ల వివక్షత చూపినా,బాల్య వివాహాలు చేసినా, వెట్టిచాకిరి చేయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలికల సంరక్షణ పై తల్లిదండ్రులు అత్యంత శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాణి, సర్పంచ్ నత్తా.దీపిక, అంగన్వాడి సూపర్వైజర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బాలికలు, తల్లులు హాజరయ్యారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం గ్రంథాలయ పరిధిలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచన,డిబేట్,పుస్తక పఠనంపై జరిగిన పోటీలలో విద్యార్థులు

పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి లతీఫ్ రిసోర్స్ పర్సన్స్ నరేష్,బేనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: చిన్నారులు బాల్యం నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని రిటైర్డు బ్యాంకు జనరల్ మేనేజర్ కె.ఆర్.కె.రామకృష్ణ అన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న పొదుపు మొత్తాలే దేశాభివృద్ధికి పెట్టుబడి అన్నారు. కార్యక్ర

మంలో తెలుగు విద్వాంసులు కలిగొట్ల గోపాలశర్మ, ఎం.డి.సరోజిని, జె.శ్యామ్ తదితరులు విద్యార్థులకు నీతి కథల మూలం, వాటి సారాంశం, భగవద్గీత శ్లోకాలు, పుస్తక పఠనం, నృత్యం పై తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో బుద్దరాజు వెంకటపతిరాజు, అల్లు శ్రీనివాస్, దినేష్ జైన్, గ్రంథాలయాధికారి యస్.వెంకటేశ్వరరావు , సిబ్బంది, చదువరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో జరిగిన గురుకుల పాఠశాల పదవ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శాసనసభ్యులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూలుకు

ధీటుగా గురుకులం రాజారామ్ మాస్టర్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురుకులం పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా విడుద లైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా గురుకుల పాఠశాలలో హాజరైన 76 మంది విద్యార్థులలో 73 మంది ఉత్తీర్ణత సాధించి 500 పైగా మార్కులను తెచ్చుకున్న 25 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు రాజారాం, మాస్టర్ యాండ్రపాటి. రాజు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు

కిషోర్ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర - పాలకోడేరు : పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలో మంగళవారం కిషోరీ వికాసంపై అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వాణి విజయరత్నం మాట్లాడుతూ

కిషోరి వికాసం కార్యక్రమం మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకూ ప్రతి మంగళవారం, శుక్రవారం ఆకివీడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాలలో జరుగుతుందన్నారు. కార్యక్రమం ఉద్దేశం కిశోర బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిసరాల శుభ్రత, పౌష్టికాహారం, నైపుణ్యాలకు సంబంధించిన అంశాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. అధ్యక్షత వహించిన సర్పంచ్ వంశీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అంగన్వాడి ఆధ్వర్యంలో బాలికలకు, బాలింతలకు, పిల్లలకు అందజేసే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, మరియు ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు,డ్వాక్రా వివో ఏ లు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవాలని ప్రభుత్వం అందించే పథకాలు వినియోగించుకోవాలని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి అన్నారు. ఆశాడే నెలవారి సమీక్ష

సమావేశం మంగళవారం ఆరోగ్య కేంద్రంలో జరిగింది. ఆశా కార్యకర్తలకు, ఏ ఎన్ ఎంలకు వైద్యాధికారి అవగాహన కల్పించారు. ఆశా నోడల్ అధికారి సిహెచ్‌వి సత్యవతి ఆధ్వర్యంలో ఆశా డే నిర్వహించారు. డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఆడపిల్లలకు 21 సంవత్సరంలో, మగవారికి 25 సంవత్సరములో పెండ్లి చేయాలన్నారు. ఆకుపచ్చని ఆకుకూరలు తీసుకుంటే యుక్త వయసు ఆడపిల్లలు రక్తహీనత లేకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఆశా దగ్గర ప్రెగ్నెన్సీ కిట్స్ కనీసం 10 ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం ఆశ కార్యకర్తలకు రెండు బ్లూ తెల్ల యూనిఫామ్ చీరలు వైద్యాధికారి చేతుల మీదుగా ఆశ కార్యకర్తలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర బాలికల శిక్షణ కార్యక్రమాలు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : మే రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు కిశోర్ బాలికల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జీలుగుమిల్లి అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వి.లక్ష్మీ దేవమ్మ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి 2

అంగన్వాడి సెంటర్‌లో కిశోర్ బాలికల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక విద్య, బాల్యవివాహాల వలన అనర్థాలు, పోస్కో చట్టం, రక్తహీనత, లింగ వివక్ష, కిశోర్ బాలికలు ఉన్నత విద్యపై అవగాహనలు కలిగి ఉండాలని ఆమె తెలిపారు.ఈ దశలో వ్యాయామ క్రీడలు, సైబర్ నేరాలపై గురికాకుండా ఉండేలా కొన్ని వివరాలు తెలియజేసినట్టు ఆమె తెలిపారు. ఈ దశలో బాలికలు విద్యపై శ్రద్ధ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎస్ నాగమణి, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు సరళ ,నాగమణి, అరుణ, పూర్ణావతి, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల బకాయిలు చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు శ్యామల డిమాండ్

విశాలాంధ్ర - కుక్కునూరు : ఉపాధి కూలీల బకాయిలు తక్షణం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కుక్కునూరు మండలం కివ్వాక గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికుల సమావేశం అనంతరం బకాయిలు చెల్లించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనను ఉద్దేశించి వరకా శ్యామల మాట్లాడుతూ ఉపాధి కూలీలకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, ఉపాధి కూలీలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయని అన్నారు. జాబ్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి ఉపాధి కార్మికునికి సంవత్స రానికి

200 రోజులు పని కల్పించి రూ.700 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.గాయపడిన వారికి వారు కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతిరాల రేవతి, లక్ష్మి, వరలక్ష్మి, విజయ, సునీత ఆదిలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు నిధుల దుర్వినియోగంపై సమీక్ష

విశాలాంధ్ర-లింగపాలెం: మహిళలు ఆర్థికంగా పురోగతి చెందేందుకు ప్రవేశపెట్టిన వెలుగు పథకంలో నిధులు దుర్వినియోగం అవ్వటంపట్ల సభ్యులలో అసంతృప్తి వ్యక్తం అవుతున్నది. లింగపాలెం మండలంలో ఈ పథకానికి సంబంధించి ఆర్థికపరమైన సమస్యలు నెలకొన్నాయి. పలు గ్రామాలలో సభ్యులు డబ్బు చెల్లించినా బ్యాంకులలో జమ కాకపోవటం వీటిని కొందరు వివోఏలు దోచుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి సంఘటనలపై పోలీసులకు ఫిర్యాదులు వెళ్లాయి. వీటికి సంబంధించిన వివరాల్లోకి వెళ్ళితే... మఠంగూడెం పంచాయతీ శివారు గ్రామమైన చంద్రన్న పాలెంలో ఏడాదిన్నర క్రితం అప్పటి వివోఏ గా పనిచేస్తున్న మహిళా రూ27.80 లక్షలు బ్యాంకులో నగదు చెల్లించకుండా సొంతగా వినియోగించుకుందని మహిళా సభ్యులు ఆరోపించారు.దీనిపై కేసులు పెట్టారు. ఏడాది దాటుతున్నా దీనిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవు.డబ్బులు పోగొట్టుకున్న బాధిత మహిళా సభ్యులు ఆందోళనలు చేస్తూనే ఉన్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పాచ్చానగరంలో రూ. 7.90 లక్షలు, తిమ్మక్కపాలెంలో రూ.3 లక్షలు, సింగగూడెంలో రూ.6 లక్షలు మండల సమాఖ్య,గ్రామ సంఘం, వీఓఆర్ఎఫ్‌కు

చెందిన నిధులు దుర్విని యోగం అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై దర్యాప్తు జరుగుతోంది. లక్షల్లో ఇలా నిధులు దుర్వినియోగం అవ్వటం పట్ల పొదుపు సంఘాల మహిళల్లో అయోమయం నెల కొంది. ఆసరాగా ఉంటాయనుకున్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఇటువంటి సంఘటనలపై సరైన చర్యలు తీసుకోకపోతే తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మహిళా సభ్యులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో జరుగుతున్న ఇటువంటి సంఘటనలపై ఎంపీడీవో వాణి, వెలుగు ఏపీఎం జ్యోతి వెంకటలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మణి, వెలుగు సిఏలు, మండలంలో పనిచేస్తున్న వివోఏలతో లింగపాలెం వెలుగు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, దీనికి సంబంధించి కార్యాచరణ జరుగుతుందని తెలిపారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు సమ్మర్‌క్యాంప్ ఓరియంటేషన్ తరగతులు ఉదయం గం.8 నుంచి గం.11 వరకు జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులచేత పుస్తకపఠనంలో కథలు చదివించుట, కథల్లోని నీతిని వివరించుట, నీతి కథలను బోధించినట్టు తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్ కె.తరుణ్ కుమార్

విద్యార్థులకు వేదగణితంపై, గణితంలో బేసిక్స్ పై కూడా క్లుప్తంగా శిక్షణ ఇచ్చారు.అనంతరం డి.శ్రీవల్లి రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు రకరకాల పెయింటింగ్ చిత్రాలు వేసి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ వీటీ.సందీప్ కుమార్, ఎమ్.డి.అస్లాంపాషా, బివిఎస్. లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.బి.ఎస్.కె. సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర బాలల సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్సి వైద్యులు ఎస్. జాహ్నవి సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆరోగ్య సమస్యలు ఉన్న ఐదుగురు విద్యార్థులను

ప్రభుత్వ వాహనంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్సి పరిధిలో ఉన్న పాఠశాల లలో బాలలకు వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారని, అవసరమైన వారిని ప్రభుత్వ వాహనంలో జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి నిపుణులతో పరీక్షించి అన్ని విధాల వైద్య సేవలను బాలలకు ఉచితంగా వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న దన్నారు. సిహెచ్ఓ కృష్ణ కిషోర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్ది అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో స్వయంభువులై వెలిసిన మద్ది ఆంజనేయస్వామివారి ఆలయంలో ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం

ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చు కొన్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ.1 లక్ష94 వేల262లు వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఆర్‌వి చందన పూజ తెలిపారు. సుమారు 1,500 మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. దేవస్థానం కార్య నిర్వాహణధికారిణి ఆర్.వి. చందన పూజా కార్యక్రమాలు,భక్తుల ఏర్పాట్లు పర్యవేక్షించారు దేవస్థాన పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు తగిన ఏర్పాట్లు చేశారు.

ఘనంగా దంతులూరి జయంతి

విశాలాంధ్ర -భీమవరం: స్వాతంత్ర్య సమరయోధుడు, డిఎన్నార్ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దంతులూరి నారాయణరాజు 127 వ జయంతి వేడుకలు కళాశాలలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు

గోకరాజు వెంకట నరసింహరాజు, ఉపాధ్యక్షులు జి.పాండు రంగరాజు, సి. హెచ్ శ్రీనివాసరాజు, పాలకవర్గ సభ్యులు దంతులూరి నారాయణరాజు, ఎ. సురేంద్ర, పి.సంజీవరావు, ప్రిన్సిపాల్ జి.మోజెస్, ఫిజికల్ డైరెక్టర్ డా.బి.వి.నరసింహరాజు, వివిధ విభాగాల అధిపతులు , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభ

విశాలాంధ్ర- ఆగిరిపల్లి: మండల కేంద్రం ఆగిరిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై డి ఎం ఎం టి అల్వాన్స రాణి అధ్యక్షతన అధికారులు మంగళవారం గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం దాని వల్ల లాభాలు పర్యావరణం కాపాడుకోవడం తదితర

అంశాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏవో చెన్నారావు, ఏపిఎం రాజశేఖర్, మండల కన్వీనర్ నరసయ్య, సత్య కుమార్, విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

విశాలాంధ్ర - పాలకోడేరు : భీమవరం, పాలకోడేరు మండలాల్లో ఎస్ఎస్సి 2025 సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలకు, మండల ప్రథమ,ద్వితీయ తృతీయ స్థానాలకు, రెండు మండలాల్లో అన్ని ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు భీమవరంలోని అంబేద్కర్ సభ భవనంలో మంగళవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు సామాజిక స్పృహకల్గి ఉంటారని తెలిపారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కొనే సామర్థ్యం కల్గి ఉంటారని, ఈ వయసులో ఏదైనా సాధించే సామర్థ్యం ఉంటుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ఎస్.విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి ఏకేవి రామభద్రం, పాలకోడేరు ఎంఈఓ1 నాగరాజు, ఎంఈఓ2 శ్రీమన్నారాయణ, భీమవరం ఎంఈఓ2 వేంద్ర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కిషోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, సూపర్వైజర్ వెంకాయమ్మ తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో పరింపూడి గ్రామపంచాయతీ పరిధి కాళింగుల కాలనీలోని ఉన్న అంగన్వాడి కేంద్రం వద్ద కిషోరి బాలిక వికాసం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ కిషోర్ బాలికలకు పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. ఆశాజ్యోతి, జి. ప్రియానంద, ఎస్. వెంకటలక్ష్మి, కె.కృష్ణవేణి, కిషోర్ బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

భద్రతకు ముప్పు (1వ పేజీ తరువాయి)

రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు హర్తాళ్కు పిలుపునిచ్చాయన్నారు. సదస్సుకు అధ్యక్షవర్గంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు జె.టి.రామారావు, ఎఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షులు సప్పా.రమణ, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కొరడి అప్పారావు వ్యవహరించారు. బ్యాంకింగ్ రంగం నాయకులు లక్ష్మి పతి, ఎ ఆర్ బి ఎ నాయకులు సిహెచ్. వెంకటేష్ మాట్లాడుతూ బ్యాంకుల విలీనం పేరుతో ఉద్యోగుల సంఖ్యను కుదిస్తున్నారని అన్నారు. నూతన నియామకాల కోసం తముకూడా సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగం ప్రవేటీకరణ అడ్డుకోవాలని, ప్రజలపై ఛార్జిల భారలు లేబర్ కోడ్లను రద్దు చేయాలని తగ్గించాలని కోరారు. మే 20న జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని సిబిటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర్బాబు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ సంఘం నాయకులు ప్రవీణ్, వీసీసీ జిల్లా అధ్యక్షులు టి. కె.విశ్వేశ్వరరెడ్డి హాజరై సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంకు సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎస్ ఎస్ మూర్తి, పూర్ణిమరాజు, బేబీ రాణి, కృష్ణ, వెంకటలక్ష్మి, నల్లా రామారావు, కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట చర్యలు (1వ పేజీ తరువాయి)

ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధసారధి మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు చూస్తున్నామని వీటిలో కొన్ని మానవ తప్పిదాలతో అయితే మరికొన్ని ఎన్ హెచ్ విభాగం సాంకేతిక లోపాలు, నిర్వహణ లోపాలు మూలంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. భవి ష్యత్లో ఇటువంటి నష్టాలు జరుగకుండా రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉదన్నారు. ఈ సందర్భంగా దెందులూరు నియో జకవర్గ పరిధిలో జాతీయ రహదారి-16లో చేపట్టాల్సిన పలు అంశాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మంత్రి పార్ధసారధి దృష్టికి తీసుకు వచ్చారు. తొలుత రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల వద్ద, చొదిమెళ్ల తదితర ప్రాంతాలను పరిశీలించారు. వీరి వెంట ఉప రవాణా కమిషనరు ఎస్కె. కరీమ్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, పలువురు పోలీసు, రవాణా శాఖ అధికారులు, ఎన్ హెచ్ అధికారులు, దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు

విశాలాంధ్ర-ఏలూరు: ఏపీ మిడ్ లెవెల్ ప్రొవైడర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ సిబ్బందికి ఏఐటియుసి నాయకత్వం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వేలాదిమంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వీధిన పడటానికి రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరే కారణమని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో నియమించిన వీరిని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ను రిక్రూట్మెంట్ చేసుకునేటప్పుడు పర్మినెంట్ ఉద్యోగుల వలే ఇంటర్వ్యూలు జరిపి, మార్కులు కేటాయించి మెరిట్ మీద ఉద్యోగాలు ఇచ్చారని, కానీ వారితో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 6 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వారందరిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టిందని

ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని ప్రకారం కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును సైతం కఠిన తరం చేస్తుందని విమర్శించారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్ డాంగే, కార్యదర్శి కె. బుచ్చిబాబు, జిల్లా నాయకులు పి.కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. పని ఆధారిత ప్రోత్సాహకాలు క్రమబద్ధీకరించాలన్నారు. ఈ.పీ.ఎఫ్.ఓ క్రమబద్ధీకరించాలన్నారు. విలేజ్ క్లినిక్ అద్దె బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. విఘ్నేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి కె. క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ కళాశాలను పరిశీలించిన మంత్రి పార్ధసారధి

విశాలాంధ్ర-దెందులూరు: దెందులూరు మండలం గోపన్నపాలెం లోని శ్రీసీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలను రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె. వెట్రి సెల్వి మంగళవారం పరిశీలించారు. కళాశాలకు విచ్చేసిన వారికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నతానియేలు, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధికి సంబంధించి అధికారులు, ప్రజాప్రతి నిధులు చర్చించారు. రాష్ట్రంలోనే ఏకైక వ్యాయామ విద్య కళాశాల గోపన్న పాలెంలో ఉందని దీని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ప్రిన్సిపల్ నతానియేలు కళాశాలలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులకు వివరించారు. ఫీజులు తక్కువగా ఉండటం వల్ల రాష్ట్రం నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ ,బీసీ విద్యార్థులు ఈ కళాశాలలో చేరతారన్నారు. వీరికి ప్రత్యేకంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు.

వసతి గృహంలో నెలకొన్న సమస్యలను బాలికలు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ బాలికల వసతి గృహానికి సంబంధించి కోటి రూపాయలు నిధులు ఎంపీ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. టాయిలెట్స్, తాగునీరు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, తహశీల్దార్ బి. సుమతి, యంపిడిఓ శ్రీదేవి, దెందులూరు ఏఎంసీ చైర్మన్ గారపాటి రామ సీత, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ సిహెచ్. మహేష్, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, డి ఎస్ డి ఓ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

విశాలాంధ్ర- ఏలూరు : ఆపద సమయంలో ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూచిపూడి రాజ్ కమల్ అన్నారు. మంగళవారం పెదపాడు మండలం వట్లూరు గ్రామంలోని సౌభాగ్యనగర్లో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తన తల్లి ఎస్తేర్ రాణి మరణానంతరం ఆమె జ్ఞాపకార్థం ఈ ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు రాజ్ కమల్ చెప్పారు. రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని కాపాడేం దుకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అందువల్లే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

కొయ్యలగూడెంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఏజెన్సీ ముఖద్వారం కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని సమైక్య యూత్ అధ్యక్షులు గంగిరెడ్ల సతీష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి టిడిపి కార్యాలయం వద్ద కలుసుకొని డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తును అందజేసినట్లు సతీష్ తెలిపారు. దశాబ్దాల కాలం నుండి కొయ్యలగూడెం పట్టణంలో డిగ్రీ కళాశాల లేక నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీ విద్యను అభ్యసించడానికి ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులు కట్టలేక, విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీ ముఖద్వారమైన కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పోలవరం నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాల విద్యార్థిని విద్యార్థులు కూడా విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని తెలుపగా, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ తమ గ్రామంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారని సతీష్ పేర్కొన్నారు.

శారీరక వ్యాయామం తప్పనిసరి

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థులు విద్యార్థి దశలోనే శారీరక వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని గణపవరం మండల విద్యాశాఖ అధికారి 2 గొర్రెల బాలయ్య అన్నారు. మంగళవారం గణపవరం మండలం కోమటిపాలెం గ్రామంలో సమ్మర్ స్పెషల్ కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య ఏఎన్ఎం వాణిశ్రీ రుతుక్రమ పరిశుభ్రత, లైంగిక విద్య పై అవగాహనా కల్పించారు,

పిప్పర సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గా భవాని మంచి అలవాట్లు - పోషకాహారం పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిప్పర హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జీజే వెంకటేశ్వర్లు, కళ్యాణి, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, పుష్ప సురేఖ పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పేరుతో భారీ కుంభకోణం

విశాలాంధ్ర - సామర్లకోట : మహిళలకు కుట్టు మిషన్లు, శిక్షణ పేరిట 230 కోట్లు రూపాయలు కుంభ కోణానికి తెరతీసిందని వైసీపీ అయ్యరక విభాగం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు సామర్లకోట, పెద్దాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ దవులూరు దొరబాబు వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ నిధులతో కుట్టు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళా కుట్టు శిక్షణలు ప్రారంభించి, వెనుకబడిన సామాజిక వర్గాల నిధులను లూటీ చేయడానికి కుట్టు మిషన్ల శిక్షణ నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతీ ఒక్కరికి కుట్టు మిషన్ కు రూ.4,300లు శిక్షణకు, మూడు వేలు చెల్లిస్తున్నారని ఈ విధంగా చూస్తే లక్ష మంది లబ్ధిదారులకు రూ.73 కోట్లు ఖర్చు అవుతు ందని, అయితే టెండర్లు 230 కోట్లకు ఎలా ఆహ్వానించారని అన్నారు. కేవలం కుట్టుమిషన్లు, శిక్షణ పేరిట 167కోట్లు ప్రజాధనాన్ని కూటమి నాయ కులు స్వాహ చేస్తున్నారని ఇటువంటి కుంభ కోణాలకు పాల్ప డుతూ బీసీలను ఉద్ధరిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు కూటమి నేతలు అదర కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుట్టుశిక్షణపై పూర్తి స్థాయిలో విచారణ చేసి ప్రజాధనంకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టరుకు వినతి పత్రాలు అందజేస్తామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, పట్టణ వైసీపీ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్, వైసిపి పట్టణ మహిళ అధ్యక్షురాలు పాలికి కుసుమ చంటిబాబు, కౌన్సిలర్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

కృష్ణుడు గుడి వీధిలో బోరు ఏర్పాటు

స్థలదాతకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

విశాలాంధ్ర - గండేపల్లి : మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో కృష్ణుడు గుడి వీధిలో గ్రామస్తుల అవసరార్థం బోరును ఏర్పాటు చేసేం దుకు గ్రామ నాయకులు స్థల పరిశీలన చేశారు. దీనిలో భాగంగానే గ్రామానికి చెందిన బోరును ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన మాసిన సత్తిబాబు స్థలాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు టిడిపి నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, వెంపాటి రాజు, లంజుపల్లి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, బొల్లిన వేణు, నాలం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. రాజోలు నియోజకవర్గంలో ఈ వేసవికాలంలో అప్రకటిత విద్యుత్ కోతలను నిలుపుదల చెయ్యాలని కోరుతూ మంగళవారండీహెచ్‌పీఎస్ నాయకులతో పాటుగా ప్రజా సంఘాల నాయకులు రాజోలు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్య క్షులు దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజోలు నియోజక వర్గంలో విద్యుత్ శాఖాధికారుల్లో జవాబుదారీతనం కొరవ డిందని, ఫోన్లు చేసినా లిఫ్ట్ చెయ్యడంలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ నివాసిత ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఎక్కువైయాయని, విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వివక్షత కొనసాగుతుందని దేవ రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలను అరికట్టేం దుకు ప్రజా ప్రతినిధులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలియచేసారు. కార్యక్రమంలో డిహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు నల్లి బుజ్జిబాబు, పుల్లెళ్ళ ఆనంద్, చిలకపాటి శ్రీధర్, బత్తుల మురళీకృష్ణ, తెన్నేటి శ్రీను పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, జేగురుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో, ఉపాధి హామీ పథకంలో, బురద కాలువ పూడిక తీత పనులు ప్రారంభించినట్లు ఎంపీడీవో కె రమేష్ తెలిపారు. ఈ పనులను పందొమ్మిది మంది ఉపాధి హామీ శ్రామికులతో మొదలు పెట్టడం జరిగిందని, టిఎ పద్మ, ఎఫ్‌(ఐసి) వీరబాబుల పర్యవేక్షణలో జరుగుతున్నాయని తెలిపారు. గ్రామస్తులకు ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా, వ్యవసాయాభివృద్ధికి ఈ పనులు తోడ్పడతాయని తెలిపారు.

సాంకేతిక లోపంతోనే సర్వే నెంబర్లు మార్పు

విశాలాంధ్ర - కాజులూరు : సాంకేతిక లోపంతోనే సర్వే నెంబర్లు మార్పు జరిగిందని కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఐవి సుబ్బారావు తెలిపారు. మంగళవారం మండలం లోని శీల, కాజులూరు, కోలంక గ్రామాల్లో దేవస్థానం, యండ మూరి సత్రం భూములకు సంబంధించి సర్వే నెంబర్లలలో లోపాలు గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. దీనిని సరి చేసేందుకు డిప్యూటీ కలెక్టర్ భారతితో కలిసి, దేవ స్థానం భూములు, ప్రైవేటు భూములను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ దేవదాయ శాఖ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రీసర్వేలో రాయితీ భూములు సంబంధించి దేవాలయ శాఖ భూముల సర్వేనెంబర్లు, దేవా దాయ శాఖ భూములకు సంబంధించి జిరాయితి రైతుల సర్వే నెంబర్లు ఉండడం జరిగిందని తెలిపారు. దీనిని పరిశీలించేం దుకు నిన్న మూడు గ్రామాలను అధికారులతో కలిసి పరిశీలిం చిన అనంతరం దీనిలో భాగంగా గ్రామాల్లో జరుగుతున్న రిసర్వే గ్రామ సభలలో సరిచేసుకునేందుకు అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ ంలో దేవాదాయ శాఖ సర్వేయర్ శివకుమార్, దేవాదాయ శాఖ డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు, కార్య నిర్వహణ అధికా రులు కృష్ణారెడ్డి, సోమరాజు, వేణు గోపాల్, గ్రామ రెవెన్యూ అధికారులు సూర్యనారా యణ మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ ఈ సెట్ ఏగ్జామ్స్

విశాలాంధ్ర-గండేపల్లి: గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య విశ్వ విద్యాల యంలో నిర్వహించిన ఏపీ ఈ సెట్-2025 ఆన్‌లైన్ పరీక్షలు ప్రశాంతంగా ముగి సినట్లు డిప్యూటీ ప్రోఛాన్స లర్ డా॥మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైన ఎగ్జామ్స్ మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరిగాయి. అదేవిధంగా మధ్యాహ్నం 2.00 నుంచి సా.5.00 గంటలకు ముగి సాయి. ఉదయం ఆదిత్య యూనివర్సిటీ సెంటర్ నందు 240 మందికి గాను 238 మంది,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ నందు 295 మందికిగాను 286 మంది, మధ్యాహ్నం ఆదిత్య యూనివర్సిటీ సెంటర్ నందు 240 మందికి గాను 235 మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ నందు 295 మందికి గాను 285 మంది హాజరు అయ్యారని తెలిపారు.

సీపీఎస్ రద్దుచేసి - పీఆర్‌సీ అమలు చేయాలి

విశాలాంధ్ర - నిడదవోలు : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడ రేషన్ రాష్ట్ర పిలుపు మేరకు నిడదవోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేయాలని, 12వ పీఆర్‌సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇవ్వా లని, 11వ పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని, విద్యా హక్కు చట్టం మేరకు మాతృ భాషను కొనసాగించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ప్రాథమిక విద్య ఎప్పటి లాగే కొనసాగాలని, మధ్యంతర భృతి కల్పించాలని కోరుతూ నిదవోలు మండల, పట్టణ ఉపాధ్యాయులు 30 మంది ధర్నాలో పాల్గొని తహసీల్దార్‌కు మెమోరాండం అంద జేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణ రాజు, పట్టణ అధ్యక్షులు ఏ.వి.అప్పారావు, కార్యదర్శి బి. వెంకటేశ్వర రావు, మం డలం అధ్యక్షులు దానరాజు, పి.విష్ణు, ఎన్‌వివి.చౌదరి, జిల్లా అధ్యక్షులు ఎం. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీదేవికి డాక్టరేట్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీకి చెందిన ఆదిత్య ఫార్మసీ కాలేజ్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న గౌరి పట్టపు శ్రీదేవికి తమిళనాడు-చిదంబరంలో గల అన్నామలై యూనివర్సిటీ నుంచి, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. డా ఎస్ సెల్వ ముత్తు కుమార్ నేతృత్వంలో శ్రీదేవి సమర్పించిన శీర్షిక "డిజైన్ ఇన్ విట్రో అండ్ స్టాటిస్టికల్ ఎవాల్యుయేషన్ ఆఫ్ సాలిడ్ సెల్ఫ్ నానో ఎమల్సిఫయింగ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ కంటైనింగ్ అంటిహై పెర్లిపిడెమిక్ డ్రగ్స్" అనే అంశం పై థీసిస్ సమర్పించినం దుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. ఫార్మసి కళాశాలల ప్రిన్సి పాల్స్ డా కె రవిశంకర్, డా డి సతీష్ కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పన్ను నొప్పి కోసం వెళితే మరో పన్ను తీసిన వైద్యుడు

విశాలాంధ్ర - జగ్గంపేట : కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడింది అన్న చందంగా ఉంది స్థానిక దంత వైద్యులు తీరు. గత కొన్ని రోజుల క్రితం జగ్గంపేట నెహ్రూ కాలనీకి చెందిన మహిళ పన్ను నొప్పి ట్రీట్మెంట్ కోసం స్థానిక కాకినాడ రోడ్డులోని ప్రైవేట్ దంత వైద్యశాలకు వెళ్లింది. అక్కడ జూనియర్ డాక్టర్ ఒక పన్నుకు బదులు జ్ఞాన దంతాన్ని తీశాడు. ఆమెకు పన్ను నొప్పి ఎక్కువ అవడంతో మంగళవారం తన కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకుని వైద్యునితో వాగ్వాదానికి దిగారు. దాంతో తిరిగి వైద్యం చేస్తానని ఆ ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు. ఐనా వారు ఒప్పుకోకపోవడంతో నగదు పరిహారంగా చెల్లించినట్లు తెలిసింది.

"ప్రపంచ ఆస్తమా" దినోత్సవం

విశాలాంధ్ర-కాకినాడ : స్థానిక భానుగుడి వద్ద ఉన్న శ్రీ సాయి ఊపిరితిత్తుల ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఊపిరి తిత్తుల వైద్య నిపుణులు డా॥ డి శేషగిరిరావుచే ఉబ్బసం వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, శ్వాస కోశ సంబంధిత వ్యాధులున్న వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఇన్ హేలర్‌లు మందులు అందజేసారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ "ఆస్తమా అనేది వయస్సు అనే భేదం లేకుండా ఎవరినైనా ప్రభావితం చేసే శ్వాస సంబంధిత వ్యాధి అని, ప్రపంచవ్యాప్తంగా ఉబ్బసం గురించి అవగాహ నను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఉబ్బసం దినోత్సవాన్ని మే 6న జరుపుకుంటారని తెలి పారు. శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డా డి శేషగిరిరావు మాట్లాడుతూ" ఆస్తమా శ్వాస మార్గాలు సంకుచితం కావడం వల్ల ఏర్పడుతుందని, అలెర్జీలకు కారణమయ్యే కొన్ని పదార్థాల వల్ల ఆస్తమా ప్రేరేపించబడుతుందని తెలిపారు. ఊపిరి తీసుకునే సమయంలో శబ్దం వినిపించవచ్చు, ఇది సాధారణంగా "వీస్" (wheeze) అనే శబ్దంగా ఉంటుందన్నారు. పరిసరాలను దుమ్ము, ధూళి లేకుండా ఉంచడం న్యూమోనియా, డిఫ్తీరియా, కోరింత దగ్గును నివారించడానికి సకాలంలో టీకాలు వేయడం, ఆస్తమా మందులకు కట్టుబడి ఉండటం వలన ఆస్తమా నివారించవచ్చని తెలిపారు. కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా యేరూష, డా చైతన్య, ప్రకాష్, శ్రీదేవి, ప్రజలు పాల్గొన్నారు.

ఆడపా వెంకట్రావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - సామర్లకోట : గత 40 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు పై నిత్యం వార్తలు రాస్తూ ప్రభుత్వ అధికారులు దృష్టికి, ప్రభుత్వంలో ఉన్న నాయకుల దృష్టికి తీసుకెళ్తూ అనేక సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావు సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. సామర్ల కోట వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వెంకట్రావును పూలమాలలు దుశ్శాలువాలతో వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పాత్రికేయ వృత్తిలో ఉంటూ అందరూ మనలను పొందుతున్న వెంకట్రావును సామర్లకోట వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీ నారాయణ, పాగా సురేష్ కుమార్, రెడ్డం దొరబాబు తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మేరీ మాత సన్నిధికి ఏజిపి ప్రసన్న కుటుంబం

విశాలాంధ్ర - ఆలమూరు : బండారు సత్యానందరావు కొత్తపేట ఎమ్మెల్యేగా గెలుపు కోసం, చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రి అవ్వాలని అలా జరిగితే ఆలమూరు తన ఇంటి నుండి గౌరీపట్నం మేరీ మాత గుడికి పాదయాత్ర చేస్తానని తన భర్త ముప్పిరి వెర్రియ్య మొక్కుకున్నారని ఆల మూరు కోర్టు ఏజీపీ విద్యా ప్రసన్న స్థానిక విలేకరులకు సోమవారం తెలిపారు. ఈ మేరకు కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం బయలుదేరి సుమారు 14న్నర గంటలు శ్రమించి పంగిడి మేరీ మాత గుడికి కాలినడకన చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. మార్గం మధ్యలో వేమగిరి వద్ద మాజీ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్ తదితరులు పండ్లు, స్నాక్స్ వాటర్ బాటిల్లు ఇచ్చి జాగ్రత్తగా వెళ్లి రమ్మని ధైర్యం చెప్పారన్నారు. ఈ యాత్రలో మా వెంట నెల్లి చిన్ని, రహ్మతుల్లా షరీఫ్‌లో వెంబడిస్తూ సహాయ సహకారాలు అందించారనీ ఆమె తెలిపారు.

9న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - నిడదవోలు : నియోజకవర్గంలో నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మే 9న స్థానిక ఎస్ వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం నిడద వోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికాస సంస్థ జాబ్ మేళా నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జాబ్ మేళాలో భాగంగా 1302 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశం ఉందని. ఎంపికైన యువత రూ. 12,000 నుండి రూ. 40,000 వరకు జీతం పొందవచ్చన్నారు. నియోజకవర్గంలోని 35 ఏళ్లలోపు ఆసక్తిగల నిరుద్యోగ యువతీయువకులు తమ బయోడెటా, విద్యార్హత, సర్టిఫికెట్లతో మే9 న ఉదయం 9 గంటల నుండి నిర్వహించే జాబ్ మేళాకు హాజరుకావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. జాబ్ మేళా కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను, జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు పాల్గొంటారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరు

విశాలాంధ్ర-రావులపాలెం : రావుల పాలెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు ఆదేశించారు.

నేషనల్ అథ్లెటిక్స్‌లో నాగబాబుకు పథకాలు

విశాలాంధ్ర-కరప : జాతీయ స్థాయిలో కర్ణాటక రాష్ట్రంలో చామండి విహార స్పోర్ట్స్ స్టేడియం నందు 44వ నేషనల్ వెటరన్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్స్ పోటీలను నిర్వాహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి యాతం నాగబాబు పాల్గొని 100, 400, 800, పోటీలలో తృతీయ స్థానంలో గెలుపొంది పథకాలు సాధించారు. ప్రస్తుతం నాగబాబు కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కరప సబ్ యూని ట్‌కు అధికారిగా పని చేస్తున్నారు. మంగళవారం వేలంగి, కరప సబ్ సెంటర్ల హెల్త్ డిపార్ట్‌మెంట్ యాతం నాగబాబును ఘనంగా సత్కరించారు. మరిన్ని పథ కాలు సాధించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీ యమని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్ర మైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం స్థానిక ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన భాను తేజస్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిక్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల వంటి పలు హాస్పటల్లకు చెందిన వైద్యులు పాల్గొని పలు పరీక్షలు నిర్వహిం చారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, బిపి, ఉదరము, ఎముకలు, కంటికి సంబంధించిన వైద్య సేవలు అందించి ఉచిత మందులు పంపిణీ చేశారు. పలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లోని సుమారు 152 మంది ఉద్యోగులు పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీపక్, పవన్, మోహన్, విజయ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - పెరవలి : బాల్యవివాహాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి వుండాలని అంగన్వాడీ సిబ్బంది అన్నారు. మంగళవారం మండలంలో గల కాపవరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ వద్ద కిశోర్ వికాశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బాల్యవివాహాలపై పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళా పోలీస్ ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

రైతులకు లబ్ధిచేకూరేందుకు “కేవీకే” ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి

- ముగిసిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రీయ సలహా సంఘం సమావేశం
- జాతీయ వాణిజ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్

విశాలాంధ్ర - రాజానగరం : కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) పరిధిలోని 52 మండలాల రైతులకు లబ్ధి చేకూరే విధంగా ఆయా మండలాల వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జాతీయ వాణిజ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ అన్నారు. మండలంలోని కలవచర్ల గ్రామంలోనీ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) నేతృత్వంలో జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఐసిఏఆర్ జాతీయ వాణిజ్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం నందు మంగళ వారం జరిగిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెవికె పరిధిలోని మండలాలకు చెందిన వ్యవసాయ, ఉద్యాన రంగాల సమాచారాన్ని బెంచ్ మార్కు సర్వేగా పరిగణించుకుని సహజ వనరుల ఉపలబ్ది తదితర అంశాలను మ్యాపింగ్ చేసుకుని అత్యంత అవస్యకత అంశాలను గుర్తించి డాక్యుమెంట్ చేయమని సూచించారు. జిల్లాలోని నిర్దిష్ట సమస్యలను గుర్తించి రైతులకు లబ్ది చేకూరే విధంగా వారి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. అసోసియేటెడ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ కేవీకే మారుటెరు పరిశోధన సంస్థ, ఏరువాక కేంద్రాలు, సమన్వయంగా వ్యవసాయ ప్రదర్శనలు క్షేత్రస్థాయి ప్రదర్శనలు చిరు సంచుల ప్రదర్శనలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా రైతు ప్రయోజనార్థం లిల్లీ తోటల్లో సులిపురుగు నివారణ సమగ్ర యాజ మాన్యం, పసుపులో దుంప కుళ్ళు సమగ్ర యాజమాన్యం పై రెండు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో వివిధ కేవీకే కేంద్రాల పరిశోధన స్థానాల శాస్త్రవేత్తలు ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎంబీవి చలపతిరావు, ప్రధాన శాస్త్రవేత్త,డాక్టర్ పి. లలితా కామేశ్వరి,డాక్టర్ డీవీఎస్ రాజు, డాక్టర్ శిరీష, వై సోము నాయుడుబీ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ తూర్పుగోదావరి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వై జ్యోతిర్మయి, డాక్టర్ టి శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, తూర్పుగోదావరి, డాక్టర్ కృష్ణమూర్తి, డిప్యూటీ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, కాకినాడ డాక్టర్ దినకర్, అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ అరుణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పూర్వపు సాంకేతిక అధికారులు డాక్టర్ జాన్ బాబు, ఆర్. సుధాకర్ పాల్గొన్నారు.

బాబోయ్ దుమ్ము - కానరాని వాటరింగ్



విశాలాంధ్ర - సీతానగరం: బాబోయ్ దుమ్ము అంటూ ప్రజలు భయ భ్రాంతులు. మండలంలో వరంగలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గత కొద్ది కాలంగా రెండు ఇసుక ర్యాంపులను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ర్యాంపు నుండి నిత్యం భారీ లారీలు ఎటుగట్టు నుండి వంగలపూడి, సింగవరం, సీతానగరం, రఘుదేవపురం గ్రామాల మీదుగా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే ఈ నాలుగ గ్రామాల ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారి గోతులు మయంగా మారింది. దీనితో రోడ్డు పక్కన ఎక్కువ వ్యాపార సముదాయాలు ఉండే సీతానగరం, రఘుదేవ పురం గ్రామాల వ్యాపారస్తులు, ప్రజలు ఈ భారి వాహనాలు రేపుతున్న దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు గురికావడం జరుగుతుంది అని వాపోతున్నారు. దీనిపై అధికా రులు, నాయకులు స్పందించి చర్యలు చేపట్టి రోడ్డు పై వాటరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నల్లబ్యాడ్జీలతో ఆరోగ్య సేవల సిబ్బంది నిరసన

విలేజ్ క్లినిక్ సీహెచ్‌ఓలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

విశాలాంధ్ర - ఆలమూరు : మండలం లోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆరోగ్య సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ క్లినిక్)లో మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లుగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్‌ఓలు ఇటీవల నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు హేళనగా మాట్లాడారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయా పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయా పీహెచ్‌సీల వద్ద చేపట్టిన ఆందోళనలో సీహెచ్‌ఓలు అందరూ ఆరోగ్య సిబ్బందిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. అయితే సహచర సీనియర్ ఉద్యోగులను అవహేళన చేసి అవమానించే విధంగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు. సీహెచ్‌ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె జ్యోతికుమార్, సూపర్‌వైజర్లు పి శివప్రసాద్, ఎం శ్రీనివాసరావు, పి ఉమ, ఆర్ బాలామణి పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం : ఎంపీపీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పూర్తి నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీపీ గొల్ల పల్లి నరసింహమూర్తి (బుజ్జి) అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభారాజా ఆదేశాల మేరకు ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరు కాబడిన సీసీ రోడ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో జరగలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బుద్ధ ఈశ్వరరావు, టీడీపీ నాయకులు సుంకర సత్యనారాయణ, శెట్టి సూరిబాబు, పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఈనెల 7వ తేదీన దేవరపల్లి సాయి శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు ఉచిత బి ఎం డి బోన్ మినరల్ డెన్సిటీ పరీక్ష ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని సాయి శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కోఆర్డినేటర్ తలశిలసాయి కిరణ్ తెలిపారు. రెండు వేల రూపాయలు బి ఎండి పరీక్ష ఉచితంగా చేయబడినని కోఆర్డినేటర్ తల శిలా సాయి కిరణ్ తెలిపారు దేవరపల్లిలోని డాక్టర్ కాశీ విశ్వనాథ్ హాస్పటల్ నందు డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హాస్పటల్ కోఆర్డినేటర్ తలశీల సాయి కిరణ్ తెలిపారు ఈ సదవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైద్య సిబ్బందిపై ఎంఎల్ హెచ్‌పీల వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర-కాజులూరు : వైద్య సిబ్బందిపై ఎంఎల్ హెచ్‌పీల వ్యాఖ్యలు తగదని గొల్లపాలెం సూపర్‌వైజర్ సుజాత అన్నారు. మంగళవారం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బందిపై ఎంఎల్ హెచ్పిల వ్యాఖ్యలు తగదంటూ గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సౌజన్య, శ్రేయలకు వినతిపత్రాన్ని వైద్య సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుజాత, ఎంపీ హెచ్‌ఏ వైకుంఠరావు మాట్లాడుతూ సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్ ఫిమేల్, ఎంపీ హెచ్ మేల్, ఏఎన్ఎంలపై ఎంఎల్‌హెచ్‌పిలు వైద్య సిబ్బంది చదువుకోలేదని, అక్షర జ్ఞానం లేనివారని, వారికి వేలలో జీతాలు ఎందుకు అంటూ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సీనియార్టీనీ దృష్టిలో ఉంచుకుని అటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అనేకమైన ఖజూజూలతో చీవీలు సతమతమై గ్రాంజ టార్గెట్స్ ఎచ్చిమెంట్స్ చేస్తూ, ఇమ్యూనిటీ ఇంజక్షన్స్ డెలివరీ చేస్తూ, ఇబ్బందులు పడుతున్న వైద్య అధికారులకు లోబడి ఉద్యోగం చేస్తున్న చీవీలు మరియు సూపెరవైజరులను కించపరచటం ఏ మాత్రం సరికానిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజారావు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళాను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రాజోలు : వికాస, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఏ1 సేవా సమితి అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ సహకారంతో రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను మంగళవారం అమలాపురం ఎంపీ గంటి హరీశ్, ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత వారు ఇద్దరు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వికాస, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 37 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారు 1200 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయి బాబా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు కూలిన ఇల్లు

అయోమయంలో నిరుపేద కుటుంబం

విశాలాంధ్ర- తాళ్లపూడి : తాళ్లపూడి మండలం అన్నదేవరపేట బీసీ కాలనీలో పిడుగు పాటుకు ఓ మహిళ శరీరం కాలిపోయి, ఇంటి పై కప్పు పాడైన సంఘటన జరిగింది. మండలంలో ఇటీవల ఉరుములతో కూడిన భారీ వర్షాలు గాలులు సమయంలో పిడుగుపడింది. బొర్రా వీరలక్ష్మి ఇంటి పెరట్లో గల కొబ్బరి చెట్టు పై పిడుగుపడి, ఆపై పెంకుటింటి పై పడగా, ఇంట్లో వంట చేస్తున్న మహిళ వీరలక్ష్మి శరీరం మొత్తం కాలింది. ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. అలాగే శరీరంలో 70 శాతం కాలిపోయిన ఆమెను బంధువులు హుటాహుటిన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా, కాకినాడ తరలించాలని చెప్పటంతో రాజమండ్రి ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే వి.ఆర్. ఓ కాపూరి నాగేశ్వరరావు ఇచ్చిన నివేదిక పై ఉన్నతాధికారులకు సమాచారం పంపారు. తాళ్లపూడి రెవిన్యూ యంత్రాంగం సిబ్బంది హుటా హుటిన రాజమండ్రి వెళ్ళి, తహసీల్దార్ భారతి, ఏ.ఎస్. ఓ జోదాల వెంకట్, కొంత మంది వి.ఆర్.ఓలు తమ చేతిలో ఉన్న ఎనిమిది వేల రూపాయలు వీరలక్ష్మి కుటుంబానికి అందచేసి ధైర్యం చెప్పారు. ఏ.ఎస్. ఓ జోదాల వెంకట్ మాట్లాడుతూ ఆమె ఆరోగ్యం కొరకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. వీరితో పాటు వి.ఆర్. ఓలు సంజీవరావు, ఇబ్రహీం, ప్రకాష్, నాగేశ్వరరావు ఉన్నారు.

మండల ప్రత్యేక అధికారి ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి, ఏపీడీ రాంప్రసాద్ ముగ్గుళ్ళ, చిన కొండేపూడి గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. దీనిలోభాగంగా ముగ్గుళ్ళ గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి వారి మస్తరులను తనిఖీ చేశారు. అనంతరం చిన కొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో గల రైతులు రోడ్డు ప్రక్కన ఆరబెట్టిన ధాన్యం రాసులను వ్యవసాయ శాఖ ఏయూ ప్రియతో కలిసి తనిఖీ చేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి బీమా యోజన ఉపయోగించుకోవాలన్నారు. దానితో పాటు రూ.300లు వేతనం వచ్చేలా కొలతల ప్రకారం పనిచేయాలన్నారు. ఏపిఓ సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామిఆరాధన మహోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ కమిటీ శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఐదో తేదీ నుండి 7వ తేదీ వరకు అభిషేకాలు పూజా కార్యక్రమాలు కొండూరి రఘు రామాచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు భక్తులందరూ ఆరాధన ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవలసినదిగా కమిటీ సభ్యులు కోరారు7 తేదీ ఉదయం 11 గంటల నుండి ఆలయం వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి :ఎమ్మెల్యే

- నియోజకవర్గ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్రేయపురం : ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో నియోజక వర్గ స్థాయిలో అన్ని శాఖల అధికా రులు, ఉద్యోగులతో సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు. జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు తగ్గట్టుగా అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పలు గ్రామాలలోని సమస్యలను పలువురు నాయకులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే కలుగ జేసుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామం, పేరవరం తదితర గ్రామాల్లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారు లను ఆదేశించారు. గ్రామాల్లో పారి శుధ్యం సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ సమ స్యలను సమావేశంలో లేవనెత్తడంలో పరిష్కార మార్గాలు చూసి పరిష్కరించాలని నాలుగు మండలాల తహసీల్దారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అన్ని శాఖల లోనూ పని తీరు మెరుగు చేసుకోవాలని అధికారులకు, ఉద్యోగులను, సిబ్బందికి ఎమ్మెల్యే సత్యానందరావు ఆదేశాలు జారీ చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ

సభ్యుడిగా ముదునూరి మురళి రాజు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కార్య వర్గ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రత్తిపాడు మండలం ప్రింట్ మీడియా అధ్యక్షులు, విశాలాంధ్ర రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ బర్ల లోవరాజుని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ నేత, మరియు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు స్వగృహంలో ధర్మవరంలో లోవరాజుని మురళి రాజు సాలువ పూలదండలతో అభినందించి సత్కరించారు. అలాగే లోవరాజు ఇటీవలే ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే లోవరాజుకు స్థానిక నాయకులు, అభినందనలు తెలియజేశారు.

11న రామచంద్రపురంలో జాబ్ మేళా

పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - అమలాపురం : కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని ఉపాధిభవన్లో ఈనెల 11న (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివిన 18 నుండి 26 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారు శ్రీసిటీ, తడ, తిరుపతిలో పనిచేసే విధముగా రూ.14,800 నుండి రూ.17,600 వరకు జీతం, షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో బ్లూ స్టార్, కోల్గేట్, డైకిన్, పానాసోనిక్, ఇన్స్ట్రుమెంట్స్, ఏషియన్ ఆటో పార్ట్స్ వంటి సుమారు 6 కంపెనీలలో ప్రొడక్షన్ ఆపరేటర్లుగా పని చేయాల్సి ఉంటుంది. అలాగే టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుండి 35 సంవత్సరాలలోపు పురుష అభ్యర్థులకు రూ.15,000 నుండి రూ.20,000 జీతం, ఉచిత వసతి మరియు షిఫ్ట్ సమయంలో భోజనం, రవాణా సదుపాయంతో అనంతపురం జిల్లా పెనుగొండలో పని చేసే విధముగా కియా మోటార్స్‌లో ప్రొడక్షన్ మరియు క్వాలిటీ డిపార్ట్మెంట్‌లో ఆపరేటర్లుగా పనిచేయుటకు కావలెను. అలాగే ఐటిఐ ఫిట్టర్, డిప్లమా ఇన్ మెకానికల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్, ఇంటర్, బిఏ, బీకాం చదివిన 18 నుండి 25 పురుష అభ్యర్థులకు, బీఎస్సీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 25 సంవత్సరాలలోపు అభ్యర్థులకు హైదరాబాద్‌లో పని చేయు విధముగా రూ.1.6 లక్షల నుండి 2.8 లక్షల వార్షిక వేతనంతో హెటిరో లాబ్స్ నందు జూనియర్ ఆపరేటర్/కెమిస్ట్/ఇంజనీర్/ట్రైనీ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 95154 81671లో సంప్రదించాలని కోరడమైనది.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం నిర్వహించారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా నిర్వహించిన ఈ క్యాంటీన్‌లో రమేష్ పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కురుమళ్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, జీవీ నాయుడు, డ్రిల్ మాస్టారు, రేవూరి శ్రీను, గుంటముక్కల చిన్న, పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణా తరగతుల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : మహిళలకు ఆసరాగా ఉండేందుకు ఎన్డీయే ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశపెడుతోంది. కార్యక్రమంలో భాగంగా రావులపాలెం గ్రామం రైతుసేవా కేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎమ్ అదిత్రీ సేవలు ప్రశంసనీయం

- అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్

- గ్రామీణ మహిళలకు ఉపాధి మిషనరీ పంపిణీ

విశాలాంధ్ర-సఖినేటిపల్లి : గ్రామీణ మహిళల స్వయం ఆర్థిక స్వావలంబన పెంచే దిశగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. కష్టాలతో కృంగిపోకుండా మనోధైర్యంతో ఆర్థికంగా ఉన్నతి సాధించాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు సఖినేటిపల్లి సమీపంలోని మోరి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కార్యక్రమానికి ఎంపీ హరీష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించే దిశగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం రూ.68 లక్షల విలువైన వివిధ రకాల మిషనరీని పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లా మొత్తం విస్తరింప చేయాలని ఇందుకోసం అవసరమైన సిఎస్ఆర్ నిధులను ప్రభుత్వపరంగా తామే సమకూరుస్తామని ఎంపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్, ఎమ్మెల్యే దేవ ప్రసాద్ లను యూనివర్సిటీ యాజమాన్యం సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేసింది. సభా కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎంపీ, ఎమ్మెల్యేలు మోరిలో మిషనరీ పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు. అదిత్రి కార్యక్రమం కింద ఎంపికైన 33 గ్రూపులకు రు 68 లక్షల విలువైన మిషనరీని అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠి అనూప్ సింగ్ సూర్యవంశి, ఉదయన్ బక్షి తో పాటు అదిత్రి సభ్యులు స్వాతి, రత్న కిషోర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులు పరిశీలన

విశాలాంధ్ర-కరప : కరప మండలం నడకుదురు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న వివిధ విద్య సేవలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం ఆర్జెడి జి నాగమణి సందర్శించి ఉపాధ్యాయులు వెంకటరమణను అభినందిం చారు. ప్రభుత్వబడుల్లో చదవడం వలన క్వాలిఫైడ్ టీచర్స్‌వారి యొక్క అను భవాలను పిల్లలకు చక్కగా వివరించగలరని విద్యుత్‌తో పాటు ఆటపాటలు, వ్యాయామం, డ్రాయింగ్, సైన్స్ ప్రదర్శనలు మొదలగు నవన్నీ నేర్పడం వలన ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దబడతారని తల్లితండ్రులు గ్రహించి ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మత్స్య సంపద,మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : నియోజకవర్గంలో మత్స్య సంపదను పెంపొందించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మత్స్య శాఖకు సంబంధించిన పలు వివరాలను మంత్రి దుర్గేష్ వివరించారు. మత్స్యశాఖకు సంబంధించి రూ. 1,27,06,075 విలువచేసే 255 యూనిట్లకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యశాఖలో అందిస్తున్న లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లు(మొబైల్), రోజుకు 20 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన పెద్ద మిల్లుల ఏర్పాటు, సాంప్రదాయ మత్స్యకారులకు పడవలు, వలలు అందించడం, ఐస్ బాక్సులతో కూడిన సైకిల్, మోటార్ సైకిల్, బయోఫ్లాక్ కల్చర్ వ్యవస్థ ఏర్పాటు, రిజర్వాయర్‌లలో ఫింగర్ లింక్స్ నిల్వ చేయడం, చేపపిల్లల పెంపకం తదితర ఏడు రకాల వివిధ స్కీమ్‌లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. మత్స్యసంపాదన పెంచడమే లక్ష్యంగా వీటిపై ఆధారపడిన మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. దాంతోపాటు మత్స్యకార సంఘాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వర లోనే సంఘాలతో సమావేశం ఏర్పాటు సమస్యలను తెలుసుకుని సంఘాల అభివృద్ధికి కావాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మత్స్యకారుల సంక్షేమం కోసం మత్స్యకారుల వేట నిషేధ భృతి అందించామన్నారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. నిడదవోలు నియోజకవర్గానికి సంబంధించి మత్స్యకారుల సంక్షేమం కోసం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అధికా రులు వివరించారు. మత్స్యకారులు సంబంధిత పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎ.ఎస్.ఓ యం. నాగాంజనేయులు, వ్యవసాయ శాఖ ఏడి పి.చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవో సత్య నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా చర్యలు : మంత్రి సారథి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రహదారి ప్రమాదాలలో ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకుండా ప్రయాణాలు సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. కలెక్టరేట్లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం అనంతరం పాత్రికేయు లతో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో అతి పొడవైన జాతీయ రహదారి నిడివి ఉందన్నారు. హైవే పై రోడ్డు డిజైన్ లోపం కారణంగా కొన్ని ప్రాంతాలలో వాహనాలు కంట్రోల్ తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని హైవే అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిపై కొన్ని ప్రాంతాలలో అవసరం ఉన్నా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయలేదని, దీని కారణంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవసరమైన ప్రదేశాలలో సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసేలా హైవే అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల సంస్థతో సంప్రదించి గుండుగొలను వద్ద రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు మంజూరు చేయించారని, అవి త్వరలో పూర్తి అవుతాయన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రమాదాలు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. ఈ సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ప్రభృతులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర-భీమవరం : కౌలు రైతులకి విరివిగా రుణాలను అందించాలని, పిఎంజెజెబివై, పి.ఎం ఎస్ ఎస్ వై, బీమా పథకాల్లో ప్రతి ఒక్కరూ నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పథకాల లక్ష్యసాధనకు ప్రతి బ్యాంకు తమవంతు సహకారం అందించాలన్నారు. ముఖ్యంగా అర్హత కలిగిన కౌలు రైతులందరికీ రుణాల మంజూరుకు బ్యాంకర్లను ఆదేశించారు. విద్య, గృహరుణాలను అందించేందుకు బ్యాంకర్లు మరింత శ్రద్ధ చూపాలన్నారు. విద్య, గృహ రుణాల మంజూరుకు సంబంధించి లబ్ధిదారులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, రుణాల మంజూరుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సత్వరమే రుణాలు అందించి పథకం విజయవంతం అయ్యేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఆయా బ్యాంకుల్లో నిర్దేశించిన కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్.సి కార్పొరేషన్, బి.సి కార్పొరేషన్, మైనారిటీ కార్పొరేషన్ లకు సంబంధించి విడుదలైన మొత్తం, రుణాలకు మంజూరుకు చర్యలను వివరించారు. పీఎం స్వనిధి పథకం కింద 13,605 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా, 13,075 మంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పీఎం సూర్యఘర్ పథకం కింద14,577 మంది రిజిస్టర్ చేసుకోగా 1,742 మంది లబ్ధిదారులకు రుణాలను మంజూరు జరిగిందని తెలిపారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ.నాగేంద్ర ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సంగీత కుమారి, నాబార్డ్ ప్రతినిధి నిష్యంత్, ఆర్బిఐ ప్రతినిధి రామకృష్ణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో పలు ప్రారంభాలు

విశాలాంధ్ర - అమలాపురం : ముమ్మిడివరం మండలం అన్నంపల్లి గ్రామంలో మహిళలకు కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన గౌరవ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)టిసి మరియు ఈడబ్ల్యూఎస్ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ముమ్మిడివరం మండలం అన్నం పల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు దాట్లసుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 రోజుల శిక్షణకు ఈ కేంద్రం యందు నమోదు చేసుకొని 70 రోజుల పూర్తి అటెండెన్స్ కలిగి ఉంటారో వారికి కుట్టుమిషన్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గాడిలంక గ్రామంలో రూ.1.10 లక్షలు రూపాయిలతో సీసీ రోడ్ డ్రైన్ ప్రారంభోత్సవం చేయడం నగర పంచాయితీ పరిధిలో అమలాపురం ఎంపి హరీష్ మధుర్‌తో బుచ్చిబాబు పాల్గొని దొమ్మేటి వారి పాలెంలో సీసీ రోడ్ శంకుస్థాపన, టీడీపీ పార్టీ ఆఫీస్ దగ్గర సీసీ రోడ్ శంకుస్థాపన, కొండలమ్మ చింత-బాలయోగి రోడ్ రూ.1.68 కోట్ల రూపాయిలతో ప్రారంభోత్సవం ఎంపీడీఓ ఆఫీస్‌లో కుట్టుమిషన్స్ శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం, సోమిదేవరపాలెంలో కమ్యూనిటీ బిల్డింగ్ ఓపెనింగ్ చేయటం జరిగింది. చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గోలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, దాట్ల పృథ్వి, కాకర్లపూడి రాజేష్, సాగిరాజు సూరిబాబు రాజు, ఎంపీపీ కోలా గంగా భవాని, నగర కమిషనర్ పి రవివర్మ, గుద్దటి జమ్మి, గొల్లపల్లి ధర్మారావు, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, గోదాసి పుండ్రిష్, కర్ర దుర్గాప్రసాద్, శ్రీధర్, దూడల స్వామినాయుడు, సరిపెల్ల శ్రీనివాసరాజు, చింతలపూడి కొండబాబు, బొక్కా కృష్ణ, దొమ్మేటి దుర్గారావు, బురుగు కళ్యాణ్, కుంచె శ్రీను, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చెత్త కలెక్షన్ పై డీఎల్పీఓ అన్నామణి తనిఖీ

విశాలాంధ్ర-కరప : కరప మండల గ్రామ పంచాయతీలలో చెత్త సేకరణ, ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలు పని తీరును మంగళవారం కొంగోడు, సిరిపురం గ్రామాల పర్యటించి తనిఖీ చేయుట జరిగింది. ఈ సందర్భంగా డిఎల్పిఓ అన్నా మణి మాట్లాడుతూ గ్రామాలలో తడి పొడి చెత్తలను విడివిడిగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించి కంపోస్ట్ ఎరువులు తయారుచేసి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలకు తెలిపారు. గ్రామాల్లో పనితీరుపై సమీక్ష చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మండల డిప్యూటీ ఎండిఓ సలాది వెంకట శ్రీనివాసరావు చెత్త సేకరణ పై ఎప్పటికప్పుడు శిత్తశుద్ధితో పని చేయుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క బాబులు, సిరిపురం సర్పంచ్ సుజాత సత్యనారాయణ, కార్యదర్శులు వీరభద్రరావు, దుర్గ భవాని, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర-కాకినాడ : 6వ వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యా ర్థులచే ఉదయం 8 గంటల నుండి 8:30 గం.ల వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. 8:30 గం.ల నుండి 9:20 గం.ల వరకు వీ సత్య బాల, డీఆర్‌డీపీ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులకు పర్సనాలిటీ డెవల ప్‌మెంట్, మేధాశక్తి పెంచే రకరకాల ఆటలు ఆడించి విద్యార్థుల సృజనాత్మక నైపుణ్యతను పెంచే విధంగా శిక్షణ ఇచ్చారు. 9:20గం.ల నుండి 9:30గం.ల వరకు విద్యార్థులకు విరామం. 9:30 గం.ల నుండి 10:30గం.ల వరకు విశ్రాంత ఉపాధ్యాయులు దీ సూర్య నారాయణ మాస్టారు విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ & స్టూడెంట్ హ్యాండ్ రైటింగ్ కోర్సుపై శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వాహీమా ప్రసాద్, జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కిషోర్, విద్యార్థిని, విద్యార్థులు 61 మంది పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీని సందర్శించిన గుజరాత్ వీసీ

విశాలాంధ్ర - రాజానగరం : ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యాన్నీ గుజరాత్ లోని బిర్సా ముండా గిరిజన విశ్వవిద్యాల యం ఉపకులపతి ప్రొఫెసర్ మధుకర్భాయ్ ఎస్ పద్వి మంగళవారం సందర్శించారు. విశ్వవిద్యాలయానికి తొలిసారి విచ్చేసిన ఆయన్ని నన్నయ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు విద్య అభివృద్ధి అంశాలపై చర్చించారు. యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వీసీ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉందని తెలియజేశారు. నన్నయ విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా గిరిజన విశ్వవిద్యాలయ వీసీ ప్రొఫెసర్ మధుకర్భాయ్ ఎస్ పద్వి మాట్లాడుతూ నర్మదా నది తీరంలో బిర్సా ముండా గిరిజన విశ్వవిద్యాలయం, గోదావరి తీరంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉండటం గొప్ప భాగ్యం అన్నారు. సబ్ కా సాత్ సబ్ వికాస్ నినాదాన్ని తెలియజేస్తూ, గుజరాత్ విద్యా విధానాన్ని, విశ్వవిద్యాలయ కోర్సుల వివరాలను తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ప్రసన్నశ్రీ నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ మాట్లాడుతూ దేశంలోనే తొలి గిరిజన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, గుజరాత్ రాష్ట్రంలోనే తొలి గిరిజన వీసీ ప్రొఫెసర్ మధుకర్భాయ్ ఎస్ పద్విలు ఒకే వేదికపై కలవడం హర్షణీయమన్నారు. రెండు ప్రాంతాలలోని గిరిజన అభివృద్ధికి ఇటువంటి సమావేశం దోహదపడుతుందన్నారు. అనంతరం వీసీ ప్రొఫెసర్ మధుకర్భాయ్ ఎస్ పద్వి ని సాలువాతో సన్మానించి నన్నయ జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.